కారుమంచిలో కంపించిన భూమి

శావల్యాపురం: కారుమంచి గ్రామంలో ఉదయం 10.30 గంటల సమయంలో భూమి కంపించింది. దీంతో గ్రామంలో ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ళలోంచి బయటకు పరుగులు తీశారు. ఇళ్ల లోని సామాను కిందపడటంతో సెకన్లు పాటు భూమి ప్రకంపనలు చేయటతో ఒక్కసారిగా ప్రజలందరు భయానికి గురైనారు. దీనిపై తహసీల్దార్ షేక్ జాన్ సైదులు మాట్లాడుతూ కారుమంచిలో భూప్రకంపనలు వచ్చిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇది కేవలం కొద్ది సెకన్లు మాత్రమే ఉండటంతో ఎటువంటి ఆస్తి, ప్రాణనష్టాలు జరగలేదని వివరించారు.

కూలీపై యంత్రం పడిన ఘటనలో కేసు నమోదు

నాదెండ్ల: గణపవరంలో గ్రామంలో ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న కూలీపై భారీ యంత్రం పడి కూలీ మృతి చెందిన సంఘటనపై గురువారం మృతుడి తల్లి లక్ష్మీకాంతమ్మగారి వెంకటమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతపురం జిల్లా మడకశిరి గ్రామానికి చెందిన శ్రీకాంత్ (32) ఏడేళ్ళుగా స్థానికంగా నివాసం ఉంటూ కూలిపనులకు వెళ్తుంటాడు. మంగళవారం రాత్రి జరిగిన ప్రమాదంలో మృతి చెందాడన్న సమాచారంతో తల్లి, బంధువులు అనంతపురం నుంచి చేరుకుని, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

నేచురల్స్ సెలూన్ ప్రారంభం

చిలకలూరిపేటటౌన్: పట్టణంలోని భాస్కర్‌సెంటర్‌లో నూతనంగా నేచురల్స్ సెలూన్‌ను సంస్థ ఎండీ భీమినేని శ్రీహర్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యూటీపార్లర్‌లో అనుభవజ్ఞులైన సిబ్బందితో కుటుంబంలోని ప్రతి ఒక్కరికీ తమ సేవలు అందిస్తామన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- వేర్వేరు గ్రామాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు
- పరీక్షలు చేయించుకున్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా మందులు



ఈపూరులో వైద్యసేవలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

నరసరావుపేట: నియోజకవర్గంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నాయి. పట్టణంలోని 12వ వార్డు షాలెంనగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల (పీహెచ్‌సీ) ఆవరణలో గురువారం నిర్వహించిన 238 మందికి వైద్యపరీక్షలు చేసి మందులను ఉచితంగా పంపిణీ చేశామని డాక్టర్ జి.హర్షవర్ధన రెడ్డి పేర్కొన్నారు.

పేదలకు మెరుగైన సేవలు: ఎమ్మెల్యే బొల్లా

ఈపూరు: పేదప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు సచివాలయంలోని విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ పరిధిలో గురువారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

రొంపిచర్ల: మండలంలోని అన్నవరం గ్రామంలో రొంపిచర్ల ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ శిబిరంలో 405 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 206 మంది మహిళలకు, 163 మంది పురుషులకు, 33 మంది పిల్లలకు, మరో ముగ్గురు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 334 మందికి అవసరమైన టెస్ట్‌లు చేశారు.

నరగాయపాలెంలో...

వినుకొండ(నూజెండ్ల): జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా వినుకొండ రూరల్ మండలంలోని నరగాయపాలెం హెల్త్ సబ్ సెంటర్ పరిధిలో వైద్యశిబిరం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వజ్రాల నాగిరెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా ఏపీలో ప్రభుత్వ వైద్యరంగం విప్లవాత్మక మార్పులతో సామాన్య ప్రజలకు సైతం కార్పొరేట్ వైద్యం అందించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టడం గొప్పవిషయమమన్నారు.

గొరిజవోలులో ..

నాదెండ్ల: రాష్ట్ర ఆరోగ్య రంగంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద వర్గాలకు వరమని ఎంపీపీ తలతోటి రాణి, జెడ్పీటీసీ మస్తాన్‌రావు చెప్పారు. గొరిజవోలు ప్రాథమిక పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య క్యాంపు నిర్వహించారు. సందర్భంగా 522 మందికి 14 రకాల పరీక్షలు నిర్వహించి 105 రకాల మందులు ఉచితంగా అందించారు. వీటితో పాటూ ఈసీజీ, వైఎస్సార్ కంటి వెలుగు పరీక్షలు నిర్వహించారు.

ఉప్పలపాడులో వైద్య శిబిరం

నరసరావుపేట రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ యన్నం వెంకటనర్సిరెడ్డి తెలిపారు. మండలంలోని ఉప్పలపాడులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. 532మందికి వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించారు

పేదలకు అతిచేరువలో వైద్య సేవలు

బొల్లాపల్లి: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా మండలంలోని మేళ్లవాగు సచివాలయంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎం. సీతమ్మ, వై. వెంకటేశ్వర్లు, కె.ప్రభాకర్, సిగ్మెంట్ సభ్యులు బాదం రాధ, ఎం. రాములు నాయక్‌లు గురు వారం ప్రారంభించారు. శిబిరంలో 982 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేసి, వీరిలో 154 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.

SATTENAPALLE MUNICIPALITY: SATTENAPALLE
e - Procurement Tender Notice

Tender Notice No.21/2023-24/E1/SAPMPLTY, Dt.19-10-2023

1	No. of works	2.00 Nos.
2	Total Value of Works	194.00 Lakhs
3	Bid Document Download Starting Date	20/10/2023 11:00 AM
4	Bid Document Download End Date	06/11/2023 2:00 PM
5	Last Date & Time for receipt of bids	06/11/2023 3:00 PM
6	Bid Opening Date	06/11/2023 4:00 PM

Further details can be seen @ e-Procurement market place at www.tender.apeprocurement.gov.in

Sd/-Commissioner, SATTENAPALLE MUNICIPALITY : SATTENAPALLE

అంతర్ రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో రజత పతకం

నరసరావుపేట ఈస్ట్: దక్షిణ భారతదేశ 34వ అంతర్ రాష్ట్రాల అండర్-20 జూనియర్ అథ్లెటిక్స్ పోటీలో శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాల విద్యార్థి సిహెచ్.వి.ఎం.గురుశంకర్ రజత పతకం సాధించినట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సోము మల్లయ్య, వ్యాయామ అధ్యాపకుడు డాక్టర్ యక్కల మధుసూధనరావు గురువారం తెలిపారు. ఈనెల 15 నుంచి 17 వరకు తెలంగాణా రాష్ట్రం హనుమకొండలో నిర్వహించిన పోటీలలో గురుశంకర్ 4''400 మీటర్ల రిలే పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించాడన్నారు.

సుబాబుల్ ఏజంట్ దుర్మరణం

నాదెండ్ల: రోడ్డు ప్రమాదంలో సుబాబుల్ ఏజంట్ దుర్మరణం పాలైన సంఘటన మండలంలోని గణపవరం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు కథనం వివరాల మేరకు గ్రామానికి చెందిన సయ్యద్ బాబు అలియాస్ కట్టెల బాబు (59) కొన్నేళ్లుగా సుబాబుల్ రైతులు, వ్యాపారులకు మధ్యవర్తిగా కమిషన్ ఏజంట్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో సుబాబుల్ తోటలో పని చేస్తున్న కూలీ లకు ఉదయం 7 గంటల సమయంలో టిఫిన్ తీసుకెళ్లేందుకు గ్రామం నుంచి కావూరు డొంక రోడ్డుకు వెళ్తున్నాడు. బైపాస్ వద్దకు వచ్చేసరికి బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు. దీంతో తలకు బలమై న గాయాలుకావటంతో స్థానికుల సమాచారంతో 108 వాహనంలో చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యలో మృతి చెందా డు. మృతుడికి భార్య, ఇరువురు కుమారులు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు.

ప్రమాదాల నివారణపై దృష్టి

యడ్లపాడు: వరుస ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో 16వ నంబర్ జాతీయ రహదారిపై పోలీసులు దృష్టి సారించారు. మండలం పరిధిలో తిమ్మాపురం గ్రామ పరిధిలోని హైవే ఇటీవల యాక్సిడెంట్ జోన్‌గా మారింది. ఇదే గ్రామం హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇటీవల నలుగురు మృత్యువాత పడటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ రవిశంకర్ ఆదేశాల మేరకు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. హైవేపై ప్రయాణించే వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు రేడియం స్టిక్కర్లు అతికించిన డ్రమ్ముల్ని రహ దారి జంక్షన్ ఇరువైపులా ఉంచారు.

విద్యుదాఘాతంపై కేసు నమోదు

బొల్లాపల్లి: మండలంలోని పేరూరుపాడు గ్రామంలో విద్యుదాఘాతంతో మృతి చెందిన కె.లక్ష్మిరెడ్డి (65) ప్రమాద సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బండ్లమోటు ఎస్సై జి. రవికృష్ణ గురువారం తెలిపారు. సంఘటనా ప్రాంతాన్ని వినుకొండ రూరల్ సీఐ యు. సుధాకరరావు, ఎస్సై రవికృష్ణ సందర్శించి సమాచారం సేకరించారు. కుమారుడు నాగిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. తన సొంత పొలంలో గడ్డి కోయడానికి వెళ్లగా ఏర్పాటు చేసిన కంచెకు సమీపంలోని విద్యుత్ వైరు తెగిపడడంతో గమనించక షార్ట్ సర్క్యూట్‌కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో రైతు లక్ష్మిరెడ్డి మృతి చెందాడు. మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టంకు తరలించి, అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.





ద్వితీయ వార్షికోత్సవంలో మాతాశ్రీ హాస్పిటల్


డాక్టర్ రామచంద్రారెడ్డి, సరిత

నరసరావుపేట: వినుకొండ రోడ్డు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో డాక్టర్ పి. రామచంద్రారెడ్డి, వేలూరి సరిత నేతృత్వంలో ఏర్పాటు చేసిన మాతాశ్రీ హాస్పిటల్ దిన దినాభివృద్ధి చెందుతూ శుక్రవారం ద్వితీయ వార్షికోత్సం నిర్వహించుకుంటుంది.లాప్రోస్కోపి క్, గ్యాస్టోకేర్ విభాగంలో అత్యాధు నిక పరికరాలతో గత రెండేళ్ల నుంచి పల్నాడు జిల్లాతో పాటు ప్రకాశం , బాపట్ల జిల్లాల ప్రజలకు నిరుపమానమైన సేవలు అందజేస్తుంది. పల్నాడులో ఎక్కాడా లేని విధంగా అత్యంత ఆధునాతనమైన ఒలంపస్ ఎండోస్కోపి, కార్లస్టార్ లాపరోస్కోపిక్ మెషిన్స్ అందుబాటులో ఉన్న ఏకైక హాస్పిటల్ మాతాశ్రీగా చెప్పుకోవచ్చు. లాప్రోస్కోపిక్ సర్జరీలు, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, లేజర్ ప్రొక్టాలజీ, జనరల్ సర్జరీలు, హెర్నియా, బేరియాట్రిక్ సర్జరీలు చేస్తూ వైద్యరంగంలో జిల్లాలోనే ఒక గుర్తింపు సాధించింది. ఇటీవలే హాస్పిటల్‌లో లైవ్‌లేజర్ ప్రొక్టాలజీ వర్క్‌షాపు నిర్వహించి పదిమంది రోగులకు ఉచితంగా లేజర్ ఆపరేషన్లు నిర్వహించినట్లు డాక్టర్ రామచంద్రారెడ్డి తెలిపారు.

మంచినీటిని పొదుపుగా వాడుకోండి

చిలకలూరిపేట: మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని ఎన్ఎస్‌పీ కెనాల్స్ ఎస్ఈ దర్శిగుంట వరలక్ష్మి చెప్పారు. పట్టణానికి మంచినీరు సరఫరా చేసే చెరువులకు సాగర్ జలాలు చేరుతున్న నేపథ్యంలో గురువారం చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కృష్ణానదిలో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రత్యేక అనుమతితో పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లాల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని 5 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌పీ కెనాల్స్ ఈఈ ఆర్.మల్లిఖార్జున రావు, డీఈఈ మూకిరి ఉమాశంకర్, ఏఈ బి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకోవాలి

నరసరావుపేట రూరల్: ఇంజినీరింగ్ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఏఎంరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి తెలిపారు. పెట్లూరివారిపాలెంలోని ఏఎంరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వనరులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సహాయ, సహకారాలను యాజమాన్యం, అధ్యాపకులు అందిస్తారని తెలిపారు.

















